Cover Page

DOI: http://ijmer.in.doi./2022/11.01.20.4.7

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:1(1), January: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd January 2022
Publication Date:10th February 2022
Publisher: Sucharitha Publication, India

నానీలు – చేనేతవృత్తి

డా. రాపోలు శ్రీనివాస్,
తెలుగు సహాయాచార్యులు, తారా ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి), సంగారెడ్డి, తెలంగాణా రాష్ట్రం.
సెల్: 9848050694 Email: srinivas.rapolu**42**@gmail.com

వ్యాస సంగ్రహం

ఈ వ్యాసం తెలంగాణ ప్రాచీన సాహిత్య నేపథ్యం, సాంస్కృతిక విశేషాలు మరియు చేనేత వృత్తి ఎదుర్కొంటున్న దయనీయ పరిస్థితులను 'నానీలు' సాహిత్య ప్రక్రియ ద్వారా సమగ్రంగా వివరిస్తుంది. తెలంగాణ చరిత్ర, సిరిసిల్ల చేనేత కార్మికుల చారిత్రక ఘనతలు (అగ్గిపెట్టెలో చీర, అట్లాంటా ఒలింపిక్స్‌లో 120 మీటర్ల జాతీయ పతాకం), మారుతున్న కాలంలో మరమగ్గాల ప్రభావం, పెరిగిన ముడిసరుకుల ధరలు, ఉపాధి లేక వలసలు మరియు నేతన్నల ఆత్మహత్యలను వివిధ కవుల 'నానీల' ద్వారా ఈ వ్యాసం కళ్లకు కట్టినట్లు చర్చిస్తుంది.

కీలక పదాలు: చేనేత వృత్తి - సిరిసిల్ల నేతన్నలు - నానీలు - కవితా ప్రక్రియ - చేనేత వలసలు - ఆత్మహత్యలు - తెలంగాణ సాహిత్యం – సంస్కృతి.

ఉపోద్ఘాతం

మనిషి జీవించడానికి కూడు, గూడు ఎంత ముఖ్యమో బట్ట కూడా అంతే ముఖ్యం. పేదోడి నుంచి మొదలుకుని ధనవంతుడి వరకు ఈ మూడింటి చుట్టే జీవితాలు తిరుగుతుంటాయి. సమాజంలో మహిళలను గౌరవప్రదంగా ఉంచే చీరలు, పురుషులను సగర్వంగా నిలబడేలా చేసే దుస్తులకు ఎంతో పేరు ప్రఖ్యాతులున్నాయి. భారతదేశ వారసత్వ సంపద చేనేత. దేశ స్వాతంత్ర్య పోరాటంలో మగ్గాన్ని చూస్తే బ్రిటిషోళ్లు ఎకె 47తుపాకిని చూసినట్లు బయపడ్డారని, అలాంటి మగ్గాన్ని నమ్ముకున్న బతుకులు ఇప్పుడు ఆగం కాకుండా చేనేత కార్మికుల బతుకులు చిరిగిన ఇస్త్రీ చొక్కాలా తయారయ్యాయి. కులవృత్తి తిండి పెట్టకపోవడంతో చేనేత కార్మికులు వలసలు పోతున్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని చెబుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మాటలు నీటి మూటలయ్యాయి. రంగు రంగుల అంచులతో, సన్నని జలతారుతో పని చేస్తున్నామని సంబరపడిపోతూ, తాము తయారు చేసిన వస్త్రాలకు వచ్చిన ప్రశంసే లక్షలాది రూపాయలుగా భావిస్తూ, వృత్తిలో పోటీ పడి పనిచేస్తున్న చేనేత కార్మికులు చాలీచాలని కూలీడబ్బులతో చితికిపోతున్నారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:1(1), January: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd January 2022
Publication Date:10th February 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.01.20.4.7

చిక్కును విప్పే
ఓపిక లేదా
కండెను
తెంపిపారేశావు గదరా
(డా. ఎన్. గోపి)

పట్టపగలు
ఇంద్రధనుస్సు!
నేతగాండ్లు
'సరి' చేస్తున్నారా!
(నడిమెట్ల ఎల్లప్ప)

మా ఉత్పత్తులు
ఎగ్జిబిషన్ హాలులో
మా మగ్గం మ్యూజియంలో
(సజ్జా వెంకటేశ్వర్లు)

ఇంటిల్లిపాది రేయింబవళ్లు కష్టపడి పనిచేస్తే వారానికి రూ. 500 ఆదాయం వస్తుంది. చేనేత పరిశ్రమ ద్వారా జీవనభృతి కష్టమవుతుండడంతో కొంతమంది పరిశ్రమలు విడిచిపెట్టి గ్రామాల్లో నివాసముంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. చేనేత కార్మికులది ఒక్కో రకమైన వెతల కథ! చేనేత వృత్తిపై ఆధారపడిన వారంతా ఇతర వృత్తులకు వెళ్లలేక అదే వృత్తిలో అవస్థల జీవితం నెట్టుకొస్తున్నారు. ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన చేనేత కార్మికులు నేడు అష్టకష్టాలెదుర్కొంటున్నారు. ఒకవైపు పెరిగిన ముడి సరుకుల ధరలు.. మరోవైపు శ్రమకు తగ్గ ఫలితం లేని కూలి. ఇంకోవైపు అమలు కాని సర్కార్ అరకొర పథకాలు. వెరసి చేనేతన్నలను నష్టాలు ముంచుతున్నాయి. ఒక్కో జిల్లాలో ఒక్కో రకమైన శ్రమ దోపిడీతో చేనేత కార్మికులు బతుకు బండిని లాగలేకపోతున్నారు.

నేసిన బట్టలకే కాదు
రంగులు ఉండేవి
జీవితానికి కూడ
రంగులు వుంటాయి
(తుమ్మా రాజానేత)

నింగి మగ్గం ఆసులో
కండె సూరీడు
తూర్పు పడమరలకు
తిరుగుతూ
(సిహెచ్ వి బృందావనరావు)

పోచంపల్లి చీర
ఎంత బాగుందో
మరి
దానిని నేసినవాడు?
(డా. బండారు సుజాతాశేఖర్)

సిరిసిల్ల చేనేత కార్మికులు: బట్టలను తయారు చేసే కార్మికులలో సిరిసిల్లకు విశిష్ట స్థానం ఉంది. దేశంలోనే ఇక్కడి చేనేత కళది ప్రత్యేక స్థానం. ఆంగ్లేయుల వస్త్ర వ్యాపారం మన కళాకారుల నైపుణ్యం ముందు నిలువలేకపోయింది. చివరకు ఇక్కడి నేతన్నల ముంజేతి వేళ్లను నరికివేసిన దారుణాలు ఇప్పటికీ నెమరు వేసుకుంటాం. తరాలను దాటుకుంటూ వచ్చిన అప్పటి చేనేత ఉత్పత్తి ఇప్పటికీ ఒడిదుడుకుల మధ్య సాగుతోంది. సిరిసిల్ల నేతన్నలు బాగా నేస్తారనే చరిత్ర మాత్రమే మిగిలింది. ఆకలి చావులు, ఆత్మహత్యలతో అట్టుడికిన ఈ ప్రాంతం మౌనసాక్షిగా రోదిస్తోంది. ప్రస్తుతం సిరిసిల్లలో చేనేత సహకార సంఘాల్లో 85 ఏళ్ల వయసున్న పండుటాకులు ఇప్పటికీ పని చేస్తుండడం వారి దయనీయ దుస్థితికి అద్దం పడుతోంది. సిరిసిల్ల ఉరిసిల్లగా మారింది. చేనేత కార్మికుల జీవితాలను చిత్రిస్తూ ఎన్నో నానీలు వచ్చాయి.

శ్రశాల, సిరిసిల్ల నాడు
ఆకలి చావులు
ఆత్మహత్యలు
సిరిసిల్ల నేడు.
(సబ్బని లక్ష్మీనారాయణ)

రోజుకో శవయాత్ర
చూస్తారా బాబు!
అయితే రండి
సిరిసిల్లకు.
(డా. పత్తిపాక మోహన్)

సిరిసిల్ల
చేనేతకు ముఖచిత్రం
ఇవ్వాళ్ల
ఆకలిచావుల కరపత్రం.
(డా. పత్తిపాక మోహన్)

'సిరి'సిల్లలో
సిరిసిల్లలో
నాయకులుమారినా

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:1(1), January: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd January 2022
Publication Date:10th February 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.01.20.4.7

నీటిగుంటలా అవి
నేతన్న కన్నీటి
చెమ్మ చెలిమలు
(డా. అడువాల సుజాత)

దారాలన్నీ
నేతన్నల నరాలే
దళారీలకు వరాలే
(నాగిళ్ళ రమేశ్)

బతుకు మారకపాయె
సిరిసిల్ల
సిన్నబాయె!
(సబ్బని శారద లక్ష్మీనారాయణ)

శతాబ్దాల క్రితమే మనదేశంలో అగ్గిపెళ్ళెలో పట్టే చీరను నేశారని పుస్తకాల్లో చదువుకున్నాం. దాన్ని నిజం చేస్తూ సిరిసిల్ల నేతన్నలు 1993లో అగ్గిపెళ్ళెలో ఇమిడే చీర, శాలువా నుంచి కుట్టులేని చొక్కాలాంటి అనేక అద్భుతాలను సృష్టించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం దూసుకెళ్తున్న ఈ కాలంలో అన్ని రంగాల్లోనూ విప్లవాత్మక మార్పులు వచ్చాయనడంలో సందేహం లేదు. వస్త్ర పరిశ్రమ చేతిమగ్గాల నుంచి మరమగ్గాల దిశగా ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో నల్ల పరంధాములు చేనేత కళను ఎల్లలు దాటించారు. 1993లో అగ్గిపెళ్ళెలో ఇమిడే చీరను నేసి ఏకంగా గిన్నిస్ బుక్ రికార్డును సొంతం చేసుకున్నారు. 1997 అట్లాంటలో నిర్వహించిన ఒలంపిక్స్‌లో 120 మీటర్ల జాతీయ పతాకాన్ని నేసి చేనేతకు అరుదైన గౌరవాన్ని తీసు కొచ్చారు. ఎలాంటి కుట్టూ లేకుండా మగ్గంపై చొక్కాను నేసిన పరంధాములు అనేక అద్భుతాలను సృష్టిస్తూ అరుదైన చేనేత కళాకారుడిగా తన ప్రస్థానాన్ని కొనసాగించారు. 1997 అట్లాంటాలో నిర్వహించిన ఒలంపిక్స్‌లో 120 మీటర్ల జాతీయ పతాకాన్ని నేసి చేనేతకు అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చారు. ఇంతటి పేరున్న సిరిసిల్ల వస్త్రం నేడు పాలకులు పట్టింపు లేమితో సిన్నబోయింది.

అగ్గిపెళ్ళెలో
చీర పోయగం
పరంధాములూ
నీకు శాశ్వతం.
(మాడిశెట్టి గోపాల్)

అంత చీరతో
అగ్గిపెళ్ళె నింపావు
నీ పొట్టే
నింపుకోలేక పోయావు.
(చిమ్మపూడి శ్రీరామమూర్తి)

అగ్గిపెళ్ళెలో చీర
ఎంతద్భుతం
అన్నా! పరంధాములు
ఏం చేతులే నీయి.
(అన్నవరం దేవేందర్)

చేనేత రంగంలో దేశానికి అంతర్జాతీయ ఖ్యాతిని సముపార్జించి పెట్టిన కళాకారులు నేడు ఆకలితో, అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. జంధాని, బెనారస్, కంచి, బెంగాలి చీరలు అంతర్జాతీయంగా ప్రసిద్ధి పొందాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఉప్పాడ, ధర్మవరం, పొందూరు, వెంకటగిరి వంటి పట్టణాలు చేనేతకు పేరెన్నికగన్నాయి. నేటికీ మన చేనేత వస్త్రాలకు విదేశాల్లో ముఖ్యంగా అమెరికా, ఐరోపా దేశాల్లో మంచి గిరాకీ ఉంది. అమూల్యమైన విదేశ మారక ద్రవ్యాన్ని అవి ఆర్జించి పెడుతున్నాయి.

ఆకాశం చీరపై
అందమైన చిత్రాలు
సంధ్యాపక్షుల
చిందుల అంచులు
(వంగర పరమేశ్వరరావు.)

పద్మశాలి ప్రతిభాశాలిత్వం
సుబ్బన్న అవధానవైదుష్యం
రాధేయ 'మగ్గం బతుకు'
అన్నీ నేతన్నల మైలురాళ్ళే.
(డా. పి. రమేష్ నారాయణ)

డొక్కలెండినా
బట్ట చచ్చినా
కళాధనికుడే
చేనేత కళాకారుడు.
(కొత్తపల్లి త్రినాథరాజు)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:1(1), January: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd January 2022
Publication Date:10th February 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.01.20.4.7

జాతీయోద్య మంలో చేనేత కీలకపాత్ర పోషించింది. ఉద్యమంలో భాగంగా జాతీయ నేతలు విదేశీ వస్తు బహిష్కరణకు పిలుపు ఇచ్చారు. 1905, ఆగస్టు 7న కోల్‌కతాలో విదేశీ వస్త్రాలను దగ్ధం చేశారు. ఆ తరువాత చేనేత చిహ్నం రాట్నాన్ని జాతీయోద్యమ జెండాలో చేర్చారు. తకిలి అనే కదురు ద్వారా దూదితో నూలు వడకడాన్ని ఒక ఉద్య మంగా చేపట్టారు. మహాత్మా గాంధీ చరఖాతో నూలు వడుకుతుండేవారు. అలా చేనేత వ ృత్తి చిహ్నం జాతీ యోద్యమానికి ప్రతీకగా నిలిచింది. విదేశీ వస్త్రా లను దగ్ధంచేసి జాతీయోధ్యమానికి ఊపు తెచ్చిన ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా జరపాలని చేనేత కార్మికులు కోరుతూ వచ్చారు. జాతీయోద్యమంలో చేనేత పాత్రను వివరిస్తూ ఎన్నో నానీలు వచ్చాయి.

రాట్నం
వట్టి పనిముట్టు కాదుసుమా!
అది జాతిని నడిపిన
ధర్మచక్రం.
(డా. పత్తిపాక మోహన్)

మూడురంగుల జెండా
ఆ..! ఏమెగుర్తంది.
నేసిన బతుకే
రాలిపోయింది.
(డా. పత్తిపాక మోహన్)

నూలు వడకడం
నిన్న జాతీయతా స్ఫూర్తి
మిల్లుబట్టే
నేటి తరం ఆసక్తి.
(డా. పత్తిపాక మోహన్)

చేనేత కార్మికులను వృత్తిభద్రత లేకపోవడంతో ఆత్మహత్యలకు కారణాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం పాలిస్టర్ మరమగ్గాలపైన పనిచేస్తున్న కార్మికులకు రోజుకు రూ.250 వరకు వస్తాయి. 1990 నుండి ఇప్పటివరకు సుమారు 1200 మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇందులో ఎంతో మంది కుటుంబ పెద్దదిక్కును కోల్పోయి రోడ్డున పడ్డారు. పనిలేక కుటుంబ పోషణ భారమై ఒకే కుటుంబంలో తండ్రీకొడుకులు ఉసురు తీసుకున్న ఘటనలూ ఉన్నాయి. మార్కెట్లో బట్టలకు గిరాకీ లేక దంపతులు వేములవాడ గుడిచెరువులో ఆత్మహత్యకు పాల్పడ్డారు. 30 ఏళ్ల యువకుడు భానుచందర్ సాంచాలను నమ్ముకున్నాడు. మగ్గాల కొనుగోలుకు అప్పుచేసి రూ.3 లక్షలు పెట్టుబడి పెట్టాడు. చెల్లెలి పెళ్లికి మరో రూ.3లక్షలు తడిసి మోపెడయ్యాయి. అప్పుడే ప్రభుత్వం ఇంధన సర్దుబాటు ఛార్జీలను(ఎఫఎసఎ) విధించింది. దీంతో వస్త్ర పరిశ్రమ సంక్షోభంలోకి నెట్టబడింది. దానితో అప్పులు ఎలా తీర్చాలో తెలియక 12 జూలై 2013 న నమ్ముకున్న సాంచాల మధ్య నూలు దారంతోనే ఉరేసుకుని బలవన్మరణం చెందాడు. దీన్ని బట్టి చూస్తే అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతుంది. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వాలు ఉపశమన చర్యలు తప్ప సమస్యను సమూలంగా పరిష్కరించే ప్రయత్నాలు చేయకపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. చేనేత కార్మికుల ఆత్మహత్య చిత్రించి నానీలు.

మా నేతజీవితాలకు
ఊపిరిపోసేవి
ఊపిరితీసేవి
పోగులే.
(ఆడెపు లక్ష్మణ్)

చేనేత ఊపిరి
చిక్కులు పడ్డ 'చిక్కీలు'
ప్రాణభిక్ష దొరకని
మానదాతలు.
(జిందం అశోక్)

ఎనగర్రలా
బతికాడు
ఇప్పుడేమో
దూలానికి వేలాడుతూ
(అంకాలపు వేరేశంబాబు)

అన్నీ
మారుతున్నయ్
ఒక్క చేనేతల

వాడిపోతున్న
జరీపువ్వు
ఇప్పుడు మగ్గంగుంట

సిగ్గును కప్పే తండ్రి
చేనేత కార్మికుడు
వృత్తి ఉరిత్రాడై

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:1(1), January: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd January 2022
Publication Date:10th February 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.01.20.4.7

ఆత్మహత్యలు తప్ప ఒక సమాధి. ప్రాణాలనే తీస్తుంది.
(పున్నమి) (జిందం అశోక్) (రాపోలు పరమేశ్వరరావు.)

చేనేతకు మగ్గం గోతిలో పట్టువస్త్రాలను నేసిన
కొత్త నిర్వచనం పాతుకపోయాయి చేత్తో ఉరా
వస్తం మానం నిలుపును చేనేత బతుకులంటే నేతన్నా!
కాదు ప్రాణం తీయును ఇంతే మరి మాకు నీ బట్టలింక సరా?
(గాజోజు నాగభూషణం) (ఎస్సార్ భల్లం) (డా. కాలువ మల్లయ్య)

అన్నం పెట్టే రైతన్న, వస్త్రం నేసే నేతన్న కన్నీరు కార్చడం దేశానికి సుభిక్షం కాదు. రైతన్న నేతన్న 'ఈ దేశానికి కవల పిల్లలంటారు. రైతన్న కాయకష్టంతో, నేతన్న శరీర కష్టంతో చెమటతో ఒళ్ళంతా తడిసినా ఏనాడు కడుపు నిండింది లేదు. తృప్తిగా చేయి కడిగింది లేదు. పత్తిని పండించేవాడు పాడెమీద ఊరేగుతున్నాడు. పత్తిని వస్త్రంగా నేసినవాడూ మగ్గం గిలకకు ఉరేసుకుంటున్నాడు' అంటాడు ఓ కవి.

కడుపుకి తిండి చేనేత, రైతుల చేనేత
దేహానికి గుడ్డ పానం తీసుకునుడు ఆత్మహత్య లెందుకు?
జాతికి నేత్రాల్లా దేశం బట్టనేసి
రైతు నేతన్నలు సిగ్గుపడాలె. పరువు నిలిపినందుకా!
(ఎస్.ఆర్. పృథ్వి) (డా. కాలువ మల్లయ్య) (పలస వెంకటేశ్వర్లు.)

ప్రాచీనకాలం నుంచి ఘన చరిత్ర కలిగిన చేనేత పరిశ్రమను నమ్ముకుని, తరతరాలుగా కులవృత్తిని స్వీకరించిన చేనేత కార్మికులు ప్రస్తుతమున్న ఆర్థిక పరిస్థితులతో వలసలే శరణ్యంగా భావిస్తున్నారు. చేనేత కార్మికులు వరంగా భావించిన జనతా వస్త్రాలు పథకం కూడా సక్రమంగా అమలు కాకపోవడంతో ఈ పరిశ్రమ మరింత కుంటుపడింది. ఈ పరిశ్రమను నమ్ముకుని జీవిస్తున్న కార్మికులు ప్రస్తుతం ఉపాధి లేక ముంబాయి, భీవండి, గుజరాత్, హైదరాబాద్, రాజమండ్రి, విశాఖపట్నం, భువనేశ్వర్ వంటి పట్టణాలకు వలసలు పోతున్నారు. ఈ వలసల పేర్కొనే నానీలు.

వలసలు కొడుకు ముంబాయి మిల్లులు
ఆకలిచావులు అయ్య భీవండి చేనేతల నడ్డివిరిస్తే
తెగినపోగులు తెగిన పోగులు అండగా నిలిచిందండీ
నేతన్నల బతుకులు కన్నీటి అలుగులు. భీవండీ.
(దాస్యం లక్ష్మయ్య) డా. పత్తిపాక మోహన్) (అంబల్ల జనార్ధన్)

చేతి మగ్గాల నుంచి మరమగ్గాలు వచ్చాయి. ఎనమిది నుంచి పది మంది చేసే పనిని ఒక మరమగ్గం చేస్తోంది. వస్త్ర పరిశ్రమలో భారీ యంత్రాలు ప్రవేశించాయి. మార్కెటింగ్ మాయాజాలం పెరిగిపోయింది. ఒకప్పుడు నేరుగా వినియోగదారులకే చేనేతన్నలు సంతల్లో వస్త్రాలు విక్రయించేవారు. ఇప్పుడు... బడా వస్త్ర దుకాణాలు, మాల్స్ వచ్చేశాయి. సహకార రంగాన్ని నిర్వీర్యమైంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:1(1), January: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd January 2022
Publication Date:10th February 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.01.20.4.7

ఒక్క మరమగ్గం
రెప్ప వాల్చితే
నూరు గుంటమగ్గాల్
పుష్పిస్తాయ్.
(సజ్జా వెంకటేశ్వర్లు)

మగ్గాలు పోయి
మరమగ్గాలొచ్చాయి
నాటి తాతలొచ్చి
కడుపులు కొట్టాయి
(అనిశెట్టి రజిత)

పవర్‌లూం
వచ్చింది గానీ అన్నా!
దానికి లేనిది
బతుక్కు పవర్ ఒక్కటే.
(డా. పత్తిపాక మోహన్)

మగ్గాలపై నేత నేసే కార్మికులు 50 ఏళ్ల లోపే వృద్ధాప్యాన్ని సంతరించుకొని కనిపిస్తున్నారు. 30 ఏళ్లకే అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. వరిబీజం, రక్తహీనత, శ్వాసకోశ వ్యాధులు వంటి అనా రోగ్య పరిస్థితులు వెంటాడుతున్నాయి. ఆ తరువాత వైద్యశాలల చుట్టూ తిరగాల్సిందే. బతికినంత కాలం ఏదో ఒక జబ్బుతో కాలం వెళ్లదీయాల్సిందే. ప్రస్తుతం వయస్సులో పెద్దరకాలు చేసే కార్మికులు కష్టమైనా ఒర్చి పిల్లలను ఉన్నత చదువులవైపు పంపేందుకు ఆసక్తి చూపుతున్నారు. చేనేత కుటుంబాల్లో చదువుకున్న యువకులెవరూ ఈ వృత్తిలోకి రావడం లేదు. వృత్తిలో ఉన్న వాళ్లే కష్టాలు అనుభవించలేక, కుటుంబం గడవక ఇతర వృత్తుల వైపు బతుకు పోరులో పరుగులు తీస్తు న్నారు. ఇతర వృత్తులకు కూడా వెళ్లలేని వృద్ధులు, మహిళలు మాత్రం చేనేత వృత్తిలోనే జీవనం నెట్టుకొస్తున్నారు.

నేతన్న భుజమ్మీది
తువ్వాల నడుగు
కన్నీటి సముద్రాలెన్ని
పీల్చిందో?
(డా. పత్తిపాక మోహన్)

బతుకంతా
పట్టుబట్టల మధ్యనే మరి!
కట్టింది లేదు
మురిసింది లేదు.
(డా. పత్తిపాక మోహన్)

నేతన్న జీవితం
ఒక పద్మవ్యూహం
పడుగు పేకల
జిగిబిగి అల్లిక.
(నాగిశెట్టి తాతయ్యనాయుడు)

నేత నేసుడంటే
ఏమనుకున్నరు
ఊపిరి తిత్తుల
ఎగ శ్వాస... దిగ శ్వాస!
(డా. పత్తిపాక మోహన్)

బట్ట నేస్తున్నప్పుడు
వాడికై చూడు
శరీరం ధనుస్సులా
వంగుతుంది.
(తుమ్మా రాజానేత)

ఐదుగజాల జాగాలో
వంటా పడకా
షెడ్డుల్లో
చేనేతకూలీలు
(అనిశెట్టి రజిత)

కాళ్లు చేతులు పీకుతయ్
కడుపుల నొప్పితో
మగ్గంమీద
ఎముకల గూళ్ళు
(అనిశెట్టి రజిత)

చుక్క తెగిపడ్డట్టు
చావుకబురు
దారిఖర్చుల కిప్పుడు
నాకు చావు
(అంకాలపు వేరేశంబాబు)

ఏడురంగుల చీర
నేసింది
జంట నేతగాండ్లే
ఎండా వాన
(బొబ్బిలి జోసెఫ్)

ఒక జీవిత సత్యాన్ని, ఒక అనుభవాన్ని, లోక పరిశీలనను నానీలు కళ్ళకు కట్టినట్లు చూపిస్తాయి. సూక్ష్మంలో మోక్షాన్నిస్తాయి. అల్పాక్షరాలలో అనల్పార్థాన్ని ప్రతిబింబిస్తాయి. నేతన్న కష్టాలు, కడగండ్లను ఈ నానీలు అలతి అలతి మాటలతో కంటికి కట్టినట్లు చూపిస్తున్నాయి. కొండను అద్దమందు చూపినట్లు చేనేత బతుకు చిత్రాల నెన్నింటినో నానీలు చిత్రించాయి.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:1(1), January: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd January 2022
Publication Date:10th February 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.01.20.4.7

ఆధార గ్రంథాలు

1. గోల్కొండ కవుల సంచిక, సురవరం ప్రతాపరెడ్డి, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాద్, 1934.
2. నానీలు (కవితా సంపుటి), డా. ఎన్. గోపి, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 1999.
3. తెలంగాణ చేనేత కార్మికుల బతుకు చిత్రాలు, డా. పత్తిపాక మోహన్, తెలంగాణ సాహిత్య అకాడమీ, హైదరాబాద్, 2021.
4. తెలంగాణ సాహిత్య చరిత్ర, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పండిత బృందం, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్, 2015.